



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 14 జూన్ 2025 పేజీలు : 04


# తల్లికి వందనం పథకంపై సచివాలయంలో మంత్రుల సమీక్ష సమావేశం

## -వివరాలు తెలుసుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



సమీక్షా సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త**

తల్లికి వందనం పథకంపై రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన తల్లికి వందనం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గురువారం పాఠశాలల పునః ప్రారంభం రోజే ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఈక్రమంలోనే మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై అనేక అంశాల గూర్చి ఆరాతీసి పలు సూచనలు చేశారు. తల్లికి వందనం పథకం సమర్థవంతంగా అమలు చేయాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలున్నా వెంటనే సరిచేయాలని ఆదేశించారు. కాగా రాష్ట్రంలోని 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తింజేయగా ప్రభుత్వం 8,745 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న విషయం తెలిసిందే.

# గొర్రె పురాణం..వినేవారు కరవు..!

## - ప్రభుత్వ ఆదాయం..ప్రయివేటు పరం..!

## - గొర్రెల సంత నిర్వహణపై విమర్శల వెల్లువ




గ్రామానికి దూరంగా యాడికిలో నిర్వహిస్తున్న గొర్రెల సంత, దూరం..భారంగా మారిందంటున్న గొర్రెల వ్యాపారస్తులు

**యాడికి(తాడిపత్రి), జూన్ 13, ప్రభాతవార్త:**

ఆదాయం లేక అవస్థలకు గురవుతున్న పంచాయతీలకు, ప్రభుత్వ సంస్థలకు సంపద సృష్టించేవనరులున్నప్పటికీ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో అవి నీరుగారి పోతున్నాయి. ఏ చిన్న






యాడికి సంత నుంచి పెద్దఎత్తున తరలిపోతున్న గొర్రెలు,అవకతవకలకు ఆనవాళ్లుగా మారిన రసీదులు,చేష్టలుడిగి చూస్తున్న మార్కెటింగ్ శాఖ సిబ్బంది

ఆదాయ మార్గం దొరికినా దాన్ని సద్వినియోగంచేసుకోవాల్సి న అధికారులు ప్రభుత్వ ఆదాయాన్ని ప్రయివేటు పరం చేస్తుండటం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాడిపత్రినియోజకవర్గంలోని యాడికి పట్టణంలో జరిగే సంత అంటే సమీప 40 గ్రామాల వరకు ప్రభావితం చూపే వ్యాపార కూడలి. కర్నూలు జిల్లా,అనంతపురం జిల్లాలోని గొర్రెల వ్యాపారస్తులు అనంతపురం సంత తర్వాత ఆ స్థాయిలో ఆసక్తి చూపేది యాడికి సంతపైనే. ఈ గొర్రెల సంతదాదాపు మూడు దశాబ్దాలకు పైగా యాడికి పంచాయతీకి మంచి ఆదాయ వనరుగా ఉండేది. ఆ తర్వాత 2015 నుంచి 2023 వరకు ఆ ఆదాయంమార్కెటింగ్ శాఖకు బదిలీ అయ్యింది. తదనంతరం ఆ ప్రభుత్వ ఆదాయం కాస్తా ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది.

**:ప్రభుత్వ ఆదాయానికి గండి..!**

యాడికి పంచాయతీ పరిధిలో ఏటా దినసరి మార్కెట్, జంతు వధశాల, వారపు సంత అనే మూడు విభాగాల్లో వేలం పాట నిర్వహించిపంచాయతీకి ఆదాయాన్ని రాబట్టేవారు. ఈ వారపు సంతలోనే గొర్రెల సంత కూడా ఉండేది. అయితే 2015లో అప్పటి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డిరైతుల సౌలభ్యం కోసం, సంతలో శుభ్రత నెలకొల్పడంలో భాగంగానే గాక గొర్రెల సంత మార్కెటింగ్ శాఖకు సంబంధించినదని భావించి ఆ సంతనుమార్కెట్ సబ్‌యార్డులోకి మార్చి ఆ ఆదాయాన్ని మార్కెటింగ్ శాఖకు చెందేలా చర్యలు తీసుకున్నారు. అంతవరకు బాగానే ఉన్నా 2023లో ఈ గొర్రెలసంతలో వచ్చే ఆదాయంపై కన్నేసిన స్థానిక నాయకులు తమ ఆధీనంలోకి తీసుకొని నామమాత్రం సొమ్మును పంచాయతీకిస్తూ తాము సొమ్ము చేసుకునేవారు. సదరు సంతను మార్కెట్ ఉపయార్డు పక్కనే ఉన్న ఆర్టీసీ స్థలంలో నిర్వహిస్తుండేవారు. ఆ తర్వాత తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతోఆ ఆదాయాన్ని మార్కెటింగ్ శాఖకు రాబట్టాలనే ఉద్దేశంతో అధికారులు పావులు కదిపారు. గతంలోలాగా ప్రభుత్వ ఆదాయాన్ని ప్రయివేటు కానివ్వకూడదనేఉద్దేశంతో మార్కెట్ ఉపయార్డులో మార్కెటింగ్ శాఖ సిబ్బందిని నియమించి గొర్రెల సంత నిర్వహణకు శ్రీకారం చుట్టారు. అయితే అది కాస్తా బెడిసికొట్టింది.

**:అక్రమ ఆదాయమే పరమావధి..!**

గత ప్రభుత్వంలో ఆ నాయకులు ఆదాయం పొందిన మార్గాన్ని మేము ఎందుకు వదులుకోవాలని భావించిన కొందరు అధికార పార్టీ నాయకులు అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి గొర్రెల సంత నిర్వహణను ప్రభుత్వ సిబ్బంది నిర్వహించకుండా బలవంతంగా తాము నిర్వహించే ప్రదేశానికి గొర్రెలను, గొర్రెల వ్యాపారస్తులను తరలించుకొనిపోవడం ప్రారంభించారు. ఈ గొర్రెల సంతను యాడికి పట్టణానికి 2 కి.మీ. దూరంలో ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తుండటంతో అటు గొర్రెల పెంపకందారులకు, ఇటు వ్యాపారస్తులకు కొత్త కష్టం వచ్చి పడింది. స్థానిక నాయకులు తాము నిర్వహించే చోటనే వ్యాపార కార్యకలాపాలు సాగించాలనే నిబంధన విధించడంతో పరిసర ప్రాంతాల్లోని సామాన్య జనం కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ గొర్రెల సంత నిర్వహణ కొందరు వ్యక్తుల చేతుల్లోకి మాత్రమే వెళ్లడంతో అధికార పార్టీకి చెందిన మరికొందరు నాయకుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గతంలో గొర్రెల క్రయ విక్రయాలు జరిగితేనే గొర్రెకు రూ. 20 లు ప్రభుత్వ నిర్వహకులు వసూలు చేసేవారు. కానీ ప్రస్తుతం సంతలోకి గొర్రె ప్రవేశిస్తే చాలు అమ్మినా, అమ్మకపోయినా రూ.20 లు చెల్లించాల్సి వస్తోందని గొర్రెల వ్యాపారులు వాపోతున్నారు. గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడంతో ఆటో బాడుగలు అదనంగా భరించాల్సి వస్తోందని, దీనిపై దృష్టిసారించే అధికారులే లేరా అని వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మార్కెటింగ్ అధికారులు క్రయ విక్రయాలకు సంబంధించి ఇచ్చే రసీదును గొర్రెలను వాహనాల్లో తరలించే సమయంలో ఎక్కడైనా తనిఖీచేసే అధికారులకు చూపించి ముందుకు వెళ్లేవాళ్లమని, ఇప్పుడు ఇస్తున్న రసీదులో ఎలాంటి వివరాలు పొందు పరచడంలేదని, నిర్వహకుల వివరాలు గాని, వసూలు చేసిన సుంకం వివరాలు గాని పొందుపరచకపోవడంతో కొనుగోలు చేసిన గొర్రెలను బిక్కుబిక్కుమంటూ తరలించుకొని పోవాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు.

**:ప్రతి నెలా రూ. 1 లక్షకు పైగా ప్రయివేటు పరం..!**

ప్రతి సోమవారం నిర్వహించే యాడికి సంతకు 1,000 నుంచి 1,500 వరకు గొర్రెలు, మేకలు తరలివస్తుంటాయి. ప్రతి గొర్రెకు, మేకకు రూ. 20 లు వసూలు చేస్తున్నారు. దీనికి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయినా, నిర్వహకులు ఒక రూపాయి పెట్టుబడి పెట్టకపోయినా అక్రమంగా, దౌర్జన్యంగా రూ. లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా పట్టించుకునేనాథుడే లేరు. సగటున ప్రతివారం 1,250 జీవాలు వస్తుంటే..ఆ లెక్కన వారానికి రూ. 25 వేలు, ఆ వంతున నెలకు రూ. 1 లక్ష చొప్పున ప్రభుత్వానికి చెందాల్సి న సొమ్ము కొందరు ప్రయివేటు వ్యక్తుల జేబుల్లోకి వెళుతోంది. ప్రభుత్వ ఆదాయం కళ్లెదుటే పక్కదారి పడుతున్నా కళ్లప్పగించి చూడటం తప్ప అధికారులు ఏమీ చేయలేకపోతుండటాన్ని స్థానికులు తప్పు పడుతున్నారు. ఇప్పటికైనా మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి గ్రామ సమీపాన ఉన్న మార్కెట్ ఉపయార్డులోనే నిర్వహించేలా చొరవ చూపి, ప్రభుత్వ ఆదాయాన్ని ప్రభుత్వానికే చెందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు






# పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు మొదలు పెట్టండి

### జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

### హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలన్న సునీత

### సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు

**అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో**



జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా.. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తిచేశారు. ఇందు కోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని.. గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి.. పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

# పైతోట తాగునీటి పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కాలవ భూమిపూజ

**రాయదుర్గం జూన్ 13 ప్రభాతవార్త**

అమృత్ 2 పథకం కింద ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అంది స్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. పట్టణ సమీపంలోని పైతోటకు త్రాగునీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటుకు శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. గ్రామ సమీపంలో జాతీయ రహదారి నిర్మాణం సందర్భంగా పైప్ లైన్ యేర్పాటులో జాప్యం చోటు చేసుకొందన్నారు. రహదారి పూర్తి అయ్యాక సంబంధిత యంత్రాంగం ఈపని చేయలేదన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు జాతీయ రహదారుల నిర్వహణ మండలి దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు. పలుమార్లు విజయవాడ, అనంతపురం అధికారులతో సమస్య తీవ్రతను వివరించి ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించే ఒప్పించామన్నారు. పైప్ లైన్ నిర్మాణానికి మున్సిపల్ అధికారుల ద్వారా అంచనాలు రూపొం దింపచేసి నివేదించినట్లు పేర్కొ న్నారు. తుదకు పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా అనుమతులు పొంది రూ.83లక్షల వ్యయంతో ఆగిపోయిన పనిని మళ్ళీ మంజూరు చేయించటం ఆనందంగా ఉందన్నారు. అమృత్ 2 కింద త్వరలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకం



పైప్ లైన్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

త్వరలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద మొలకాల్మూరు చెక్ పోస్ట్ సమీపంలో తాగునీటి నిల్వ కోసం ప్రత్యేక ట్యాంక్ నిర్మిస్తామన్నారు. దాంతో పైతోట గ్రామంతో పాటు ఈ ప్రాంతానికంతా శాశ్వితంగా తాగునీటి సమస్య తొలగిపోతుందని స్పష్టం చేశారు. అమృత్ 2 పనులు పూర్తయితే..రాబోయే 25 సంవత్సరాల పాటు ఎవ్వరికీ తాగునీటి సమస్య రాదని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పోరాళ్ల పురుషోత్తం,పైతోట మధు, అంజి, రామంజి, కావలి రవి,ప్రశాంతి,జ్యోతి బండి భారతి, తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ళు వచ్చేలోపు నిర్మాణాల పూర్తి సాధ్యమేనా..?!

- మోపిడి లింక్ ఛానల్‌వద్ద నెమ్మదిగా పీఏబీఆర్, ఎంపీఆర్ రెగ్యూలేటర్ల నిర్మాణం - పీఏబీఆర్ రెగ్యూలేటర్ నిర్మాణానికి భూమి చదును పనులే పూర్తికాని పరిస్థితి - ఎంపీఆర్ రెగ్యూలరేటర్ పనుల్లో పురోగతి కనిపిస్తున్నా పూర్తిపై సందేహాలు - రూ.8 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మొదలైన రెగ్యూలేటర్ల నిర్మాణం





మోపిడి గ్రామంవద్ద ఎంపీఆర్ రెగ్యూలేటర్ పనులు జరుగుతున్న దృశ్యం ,ఎంపీఆర్ పాత రెగ్యూలేటర్ దృశ్యం, పీఏబీఆర్ రెగ్యూలేటర్ పునః నిర్మాణ పనులు ఆగిపోయిన దృశ్యం

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త**

తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్సీ కాలువకు నీటి విడుదల జరిగేలోపు పీఏబీఆర్, ఎంపీఆర్ రెగ్యూలేటర్ల నిర్మాణం పూర్తి కావడం కష్టమేనని తెలు స్తోంది. ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్ద హెచ్ఎల్సీ ప్రధాన కాలువపై 189.25 కిలోమీటర్లువద్ద గల లింక్ ఛానల్‌వద్దగల పీఏబీఆర్, ఎంపీఆర్ రెగ్యూలేటర్ల పునః నిర్మాణం పనులు 8 కోట్ల రూపాయల అంచనా వేయ్యంతో ఈ ఏడాడి ఏప్రిల్ రెండో వారం నుండి జరుగుతున్నాయి. వివరాల్లో వెళితే...హెచ్ఎల్సీ కాలువపై మోపిడి గ్రామంవద్ద లింక్ ఛానల్ ఉండగా పీఏబీఆర్ రెగ్యూలేటర్ ఆలనా పాలనా లేక శిథిలమై గత 2020 ఆగస్టు మొదటి వారంలో కుప్ప కూలిపోయింది. దీంతో నాటి నుండి మట్టికట్టనే మిగతా 4 లో...

# అనంతపురంలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

- యువతీ యువకులతో కిక్కిరిసిన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం - 5 వేల ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్, 3500 మంది హాజరు, 1450 మందికి ఉద్యోగాలు - ఇక నుండి ప్రతి 3 నెలలకు జాబ్‌మేళా - 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఎంపికైన వారికి నియామకపత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 13 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ జాబ్ మేళాను ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5 వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 3500 మంది జాబ్ మేళాలో పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుండే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450 మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందచేశారు. ఇంటర్వ్యూలకు వచ్చిన భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, తపన వుంటే ఏదైనా సాధించవచ్చని, 1998లో నేను రెండున్నర వేల వేతనంలో ఉద్యోగంలో చేరానని ఇప్పుడు 1500 మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంత సాధించానన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్దఎత్తున వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికి ఒక సాఫ్ట్‌వేర్ వుండేలా చేశారని, ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిడిఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డిఆర్‌డిఏ పిడి శైలజ, కమీషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డ్వామా ఏపీవోల జాయినింగ్‌కు అడ్డంకులు...!

- మార్చి 20న జరిగిన కౌన్సిలింగ్‌లో మండలాలకు బదిలీ
- ఏప్రిల్ 4న బదిలీ అయిన స్థానాలకు ఉత్తర్వులు జారీ
- బదిలీ ఉత్తర్వులతో జాయినింగ్‌కు వెళ్లిన ఏపీవోలు
- ఎంపీడీవోలు జాయిన్ చేయించుకోకపోవడంతో వెనక్కి తిరిగిన ఏపీవోలు
- విషయాన్ని జిల్లా కలెక్టర్‌ను కలిసిన తెలియజేసిన ఆ ఏపీవోలు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త**

మహాత్మగాంధీ జాయితీ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులో ఏపీవోలు కీలకపాత్ర పోషిస్తున్నారు. అలాంటి ఏపీవోలు బదిలీల్లో కొరుకున్న స్థానాలకు ఉత్తర్వులు పొంది జాయిన్ కావడానికి వెళ్లిన పలువురు ఏపీవోలకు చెదు అనుభవం ఎదురైంది. వారికి విధుల్లో చేర్చేకునేందుకు ఎంపీడీవోలు ససేమిరా అంటున్నారు. దీంతో ఏపీవోలు తాత్కాలికంగా పీడీ కార్యాలయంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు.

అనంతపురం జిల్లా డ్వామాలో మార్చి 20న ఉద్యోగుల బదిలీలను కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించారు. ఈ బదిలీల్లో ఏపీడీలు, ఏపీవోలు, ఈసీలు, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితర ఉద్యోగులు 177 మంది కౌన్సిలింగ్ ద్వారా కొరుకున్న స్థానాలకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన ఉద్యోగులకు ఏప్రిల్ 4న ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ బదిలీల్లో ఏపీవో మల్లీశ్వరి శింగనమల మండలానికి ,సుజాత పుట్లూరు మండలానికి, తులసి ప్రసాద్ ఉరవకొండ మండలానికి బదిలీ




అయ్యారు. అయితే ఈ ముగ్గురు ఏపీవోలు తమ బదిలీ ఉత్తర్వులను తీసుకొని జాయినింగ్ కోసం ఎంపీడీవోల వద్దకు వెళ్లితే చేర్చుకోలేదని తెలిసింది. ఈ విషయాన్ని పీడీ దృష్టికి తీసుకువచ్చారు. పీడీతో పాటు జెడ్పీ సీఈవో కూడా ఎంపీడీవోలకు ఫోన్ చేసి జాయిన్ చేసుకోవాలని ఆదేశించారు. అయినా ఇప్పటికీ చేర్చుకోలేదుఏ. దీంతో చేసేదేమిలేక సదరు ఏపీవోలు పీడీ కార్యాలయంలోనే పలు విభాగాల్లో తాత్కాలికంగా పనిచేస్తున్నారు. ఇదే విషయంపై మిగతా 4 లో...

# హిందూపురం అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు

## నూతన కమిషనర్ మల్లికార్జున

హిందూపురం జూన్ 13 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల హిందూపురం అభివృద్ధికి నోచుకోలేదని కావున పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశించారని మున్సిపల్ నూతన కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. గతంలో ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందిన మల్లికార్జున ను బాలయ్య ఇక్కడ మరలా తీసుకొచ్చారు. ప్రొద్దుటూరు కమిషనర్ గా పనిచేస్తున్న మల్లికార్జున బదిలీపై శుక్రవారం ఇక్కడికి వచ్చారు. మధ్యాహ్నం 1:55 గంటలకు



శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధం, స్ట్రీట్ లైటింగ్ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించి పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారని అన్నారు. ఇటీవల విడుదలైన రూ. 92.50 కోట్ల నిధుల పనులు, రోడ్ల విస్తరణ, పార్కుల అభివృద్ధి పై దృష్టి సారించి ముందుకు వెళ్తామని వివరించారు. ఆ తర్వాత సాయంకాలం వివిధ విభాగాలతో సమీక్షలు నిర్వహించారు. కొత్త కమిషనర్ కు శుభాకాంక్షలు వెల్లువ. కమిషనర్గా బాధ్యతలు తీసుకున్న మల్లికార్జునకు మున్సిపల్ ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందించి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, అకౌంట్స్ అధికారి మనోహర్, మేనేజర్ సుధాకర్, పబ్లిక్ హెల్త్ అధికారి శోభన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ తదితర వివిధ విభాగాలకు చెందిన వారు శుభాకాంక్షలు తెలిపారు.

# శుభకార్యంలో పాల్గొన్న కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మ సముద్రం జూన్13 ప్రభాతవార్త



శుభకార్యంలో పాల్గొన్న దృశ్యం

మండల పరిధి లోని భైరవానితిప్ప గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తిప్పేస్వామి ఆహ్వానం మేరకు వారి కుమార్తె శుభకార్యంలో మన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలు మేరకు బ్రహ్మసముద్రం టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, మాజీఎంపీపీ వన్నూరుస్వామి, సంతే కొండాపురం సర్పంచ్ మల్లి, క్లస్టర్ ఇంచార్జి బుడిమేపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ రామచంద్రప్ప, నాయకులు వన్నూరుస్వామి, మండల డీలర్ ల అధ్యక్షుడు కురు మల్లి, తిప్పేస్వామి, పెన్నప్ప, నాగేంద్ర, తిప్పే స్వామి, నాగేంద్ర,హనుమప, నీలకంత, రామాంజనేయులు,సతి,తదితరులు పాల్గొన్నారు.

# ఎరడికేర లో విత్తన వేరుశనగ పంపిణీ

బ్రహ్మసముద్రం జూన్ 13 ప్రభాతవార్త



విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం ఎరడికేరం గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ధనంజయ తెలుగు దేశం పార్టీ నాయకు లతో కలిసి రైతులకు సబ్సిడీ విత్తన వేరు శనగ పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. యోగ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది ప్రజలతో యోగా చేయించి యోగ చేయడం పట్ల అవగాహన కల్పించి చేయడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎర్రడికేర గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

# సబ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ నిర్వహించిన వైద్యాధికారి

బ్రహ్మ సముద్రం జూన్13 ప్రభాతవార్త



సబ్ సెంటర్ తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కన్నేపల్లి, రాయల దొడ్డి, బొమ్మగానపల్లి హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లను మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులు తనిఖీ చేశారు. ఎన్ సీ డీ సర్వే ఎంతవరకు వచ్చిందని అడిగి తక్కువ శాతం ఉన్న బొమ్మగానపల్లి , తీటకల్లు సచివాలయాల సిబ్బందిని మందలించారు. వర్షాకాలం కాబట్టి నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మురికిగుంతలు పూడ్చి వేయాలని ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే తప్పకుండా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కన్నేపల్లి పంచాయితీ సెక్రటరీ యోగేష్ కి సూచించారు. గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దోమకాటు వల్ల వచ్చే చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి రోజూ సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని, దోమ తెరలు వాడాలని సూచించారు. దోమలు గుడ్లు పెట్టే నీళ్ల తొట్టెలు శుభ్ర పంచుకోవాలని, ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకుని వ్యక్తిగతంగా కూడా పరిశుభ్రత పాటించాలని ప్రతి రోజూ స్నానం చేయడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం లాంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, హెల్త్ అసిస్టెంట్ జాన్ సన్, ఎంఎల్ హెచ్ పీలు సువర్ణ, దీప్తి, ఆశా వర్కర్ లు ప్రమీల, శివమ్మ, సరస్వతి బాయి పాల్గొన్నారు.

# మృతుడు బోయ రంగప్ప భౌతిక కాయానికి నివాళులర్పించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



బోయ రంగప్ప భౌతికకాయం వేసినివాళులు అర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు

డి. హిరేహాళ్, జూన్ 13, ( ప్రభాతవార్త)

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, సభ్యులు, మిత్రుల తో కలిసి మృతుడు బోయ రంగప్ప (38) భౌతికకాయాం కు పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. శుక్రవారం రాయదుర్గం పట్టణం బయటపట్టి ఏరియాకు చెందిన మృతుడు కర్ణాటకలోని పెళ్లికిర వద్ద రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స కోసం దావణిగేరే ఎస్ ఎస్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాగా స్వగ్రామం రాయదుర్గం పట్టణంకు కుటుంబ సభ్యులు తరలించారు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మృతుడి స్వగృహం కు చేరుకొని నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సంతాపం పెళ్ళుబుచ్చి దహన సంస్కారాల కోసం మృతుడి తల్లికి వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులతో కలిసి రూ. 5100లు అందజేశారు. ఆ యువకుడి అకాల మృతి తమకెంతో బాధ కలిగిస్తోందని మృతుడి ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ రోడ్డు ప్రమాదంలో మృతుడితోపాటు గాయపడిన మారేష్ చిన్నగాయాలతో బయటపడి చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, గాదిరప్ప, లాలప్ప, మిత్రులు గాజుల భీమరాజులు తదితరులు ఉన్నారు.

# అన్నదాతకు విత్తన వేరుశనగ పంపిణీ



వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

డి. హిరేహాళ్, జూన్ 13, ( ప్రభాతవార్త)

ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న విత్తన వేరుశనగను ఓబులాపురం సచివాలయంలో సిబ్బంది, తెదేపా నాయకులు అన్నదాతలకు పంపిణీ చేశారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సచివాలయంలో ఎంపీఈవో జ్యోతి తెదేపా నాయకులు తాయప్ప తదితరులతో కలిసి విత్తనం వేరుసెనుగను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం లో భాగంగా 18 మంది రైతులకు 334 బస్తాల విత్తన వేరుశనగను పంపిణీ చేసినట్లు ఎంపీఈఓ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ సుధీర్, వెల్ఫేర్ అసిస్టెంట్ సతీష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవికుమార్, తెదేపా నాయకులు కందార్ బసవరాజ్, రైతులు తిప్పయ్య, బసమ్మ, వీరేష్, తలారి తిప్పయ్య, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో చొరబడేందుకు గుర్తు తెలియని వ్యక్తులు యత్నం?

- కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు హల్ చల్ - కాపలా దారుడు అప్రమత్తం కావడంతో తప్పించుకున్న వైనం

కంబదూరు, జూన్ 13, ప్రభాతవార్త




అనంతపురం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కంబదూరు మండల కేంద్రంలోని మల్లేశ్వర స్వామి ఆలయానికి భద్రత కరవుతుంది. గత కొద్ది రోజుల క్రితం రాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం ప్రధాన గేటు వద్ద లోపలికి వచ్చేందుకు ప్రయత్నించగా అక్కడే నిద్రిస్తున్న ఆలయ కాపలాదారుడు అప్రమత్తమై మీరు ఎవరని వారిని అడగగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారని తెలిపాడు .పోలీసులకు ఫోన్ చేస్తానని కాపలాదారుడు ఆ వ్యక్తులకు చెప్పడంతో అక్కడి నుంచి వారు పరారైనట్లు ఆలయ కాపలాదారుడు నరసింహులు చెబుతున్నాడు . రాత్రి సమయంలో తను ఒక్కడే ఆలయానికి కాపలాగా ఉండడం చాలా భయంగా ఉందని ఆయన శుక్రవారం మీడియాకు తెలిపాడు. ఆలయంలోని సీసీ కెమెరాలు కూడా అంతంతమాత్రంగానే పనిచేస్తున్నాయని చెప్పారు. గత కొద్ది నెలల నుండి కేంద్ర పురావస్తు శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు వివిధ కారణాలతో విధులకు దూరంగా ఉండటంతో అప్పటినుంచి ఆలయానికి భద్రత లోపం తలెత్తుతుందని మల్లేశ్వర స్వామి భక్తులు ఆందోళన చెందుతున్నారు .ఈ విషయాన్ని మీడియా ద్వారా పోలీసులకు తెలుపగా రాత్రి సమయంలో గస్తీ కాస్తున్నారని ఆలయ సిబ్బంది తెలియజేశారు. అయితే పూర్తిస్థాయిలో భద్రత కల్పించలేదని దీంతో ఆలయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని భక్తులు వాపోతున్నారు. గతంలో కూడా ఆలయంలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఇదే విషయమై ఆలయ ఈవో దేవదాసును వివరణ కోరగా దేవాదాయ శాఖ తరపున ఒక కాపుల దారున్ని నియమించామని తెలిపారు. ఆలయ విషయంలో సంబంధిత అధికారులు సరైన భద్రత కల్పిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

# నెరమెట్లలో రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనకాయలు పంపిణీ

-సద్వినియోగం చేసుకోవాలన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త



రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనకాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనకాయలు శుక్రవారం పంపిణీ జరిగింది. స్థానిక గ్రామ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పారెడ్డి, భీమప్ప, లక్ష్మినారాయణ, లక్ష్మిరెడ్డి తదితరులు విత్తనకాయల బస్తాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు విత్తనకాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది గంగాధర్, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

హిందూపురం టౌన్ జూన్ 13 ప్రభాతవార్త



రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే పి.ఏ వీరయ్య, చిత్రంలో మున్సిపల్ చైర్మన్, తదితరులు

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని దీంతో మరొకరి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి.ఏ వీరయ్య రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి హిందూపురం మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకుని రక్తదానం చేయాలని తెలిపారు. సరైన సమయంలో రక్తం అందకపోవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు కూడా అవగాహన కల్పిస్తున్నాయని అన్నారు. రక్తదానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని బలహీనంగా మారుతారని అందరికీ అపోహ ఉంది ఇది పూర్తిగా అవాస్తవం రక్తదానం చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ లింగన్న, ఎంపీడీవో సరస్వతి, ఈ,ఓ,ఆర్,డి శివకుమార్ వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 13 ప్రభాతవార్త



చెట్టుకు ఉరి వేసుకున్న రైతు

మండల పరిధిలోని పాపంపల్లి గ్రామంలో జట్టింగప్ప(50) అనే రైతు చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు జట్టింగప్ప అనే రైతు కి వ్యవసాయ పొలానికి పెట్టుబడులకు చేసిన అప్పులు అధికమవడంతో అప్పుల బాధ తాళలేక తన వ్యవసాయ తోటలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కుటుంబ సభ్యులు వెంటనే కళ్యాణదుర్గం రూరల్ పోలీసులకు సమాచారం అందివ్వడంతో రూరల్ పోలీసులు సంఘటన స్థలం కి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు

అమరాపురం జూన్ 13 ప్రభాతవార్త



పాలాభిషేకం దృశ్యం

మండల పరిధిలో దేవగానపల్లి గ్రామం నందు శుక్రవారం సాయంత్రం చంద్రబాబు చిత్రపటానికి మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, మాజీ ఎంపీటీసీ లింగరాజు పాల్గొన్నారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన తక్షణమే నేడు అనేకమంది తల్లుల ఖాతాలోకి తల్లికి వందనం నగదు జమ కావడం ద్వారా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు మాజీ ఎంపీపీ తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం అనే అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను అమలు చేసినటువంటి ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధి వైపు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తీసుకెళుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగభూషణ్, భరత్ రాజ్, సిద్దేశ్వర, ప్రసాద్, ప్రేమ్ కుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ కనిపిస్తున్న హోర్డింగ్

శెట్టూరు, జూన్. 13 ప్రభాతవార్త



ప్రధాన రహదారి మీద ప్రచార హోర్డింగ్స్.

కళ్యాణదుర్గం నుండి కుందుర్పికి వెళ్లే ప్రధాన రహదారికి వెలసిన ఒక ప్రైవేట్ హాస్పిటల్కు సంబంధించి ప్రచార బ్యానర్లను దారికి అడ్డంగా సిమెంటు వేసి పాతి పెట్టడం జరిగింది. దీన్ని చూసిన ప్రజలు ప్రజలకు ఉపయోగపడే విద్యుత్ స్తంభాలు దానికి దూరంగా వేశారు కానీ ఎవరికి ఎటువంటి అవసరంలేని హోర్డింగ్లు మాత్రం దారికి అడ్డంగా వేయడం జరిగింది. కొంతమంది ప్రజలు దానిని చూసి అందులో ఉన్న ఫోన్ నెంబర్కు ఫోన్చేసి మీయొక్క హోర్డింగ్స్ దారికి అడ్డంగా ఉన్నాయి వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉంది దయచేసి వీటిని తొలగించండి అని సంబంధించిన వారిని అడగ వారు ఎవరైనా సమాధానం చెప్పకపోగా తాము మున్సిపల్ అధికారుల అనుమతుతో మేము హోర్డింగ్స్ ను దారికి వేస్తున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా ఆర్ అండ్ అధికారులు వెంటనే స్పందించి దారికి అడ్డంగా ఉన్న హోల్టింగ్స్ని తీసివేసి వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు తెలియజేశారు.

# కంచిసముద్రంలో కార్డెన్సెర్చ్

లేపాక్షి, జూన్ 13 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో శుక్రవారం హిందూపురం రూరల్ సిఐ జనార్దన్ ఆధ్వర్యంలో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర నేతృత్వంలో కార్డెన్సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానితుల ఇళ్ళలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలు ప్రజలతో సమావేశమై పలు సూచనలు సలహాలను ఇచ్చారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా వుండాలన్నారు. సామాజిక దురాచారాలకు దూరంగా వుండాలని సూచించారు. సమస్యలు తలెత్తినప్పుడు 100 నెంబర్కు కాల్ చేయాలని సూచించారు. రోడ్డు భద్రత పాటించాలన్నారు. పోక్సో కేసులు, ఆర్థిక నేరాల పట్ల అనుసరించాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై వుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సర్ఫుద్దీన్, మల్లేష్లతో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

గుంతకల్లు, జూన్ 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యతను సుప్రీంకోర్టు ప్రస్తావించడం హర్షనీయమన్నారు. వాక్ స్వాతంత్ర్యపు హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛను పరిరక్షించాలన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వానికి గుణపాఠం కావాలన్నారు. ఇదిలా వుండగా కొమ్మినేని తరపున పొన్నవోలు సుధాకర్రెడ్డి వాదనలు వినిపించారు.

# సిరివరంలో సబ్సిడీతో దాణా పంపిణీ

లేపాక్షి, జూన్ 13 ప్రభాతవార్త



దాణా పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని సిరివరం గ్రామంలో 50 శాతం సబ్సిడీతో పశుసం వర్ధక శాఖ ఏడి మోహన్రావు ఆధ్వర్యంలో పాడి రైతులకు శుక్రవారం పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తుందన్నారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం పథకం నిధులు తల్లుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 50 శాతం సబ్సిడీతో రైతులకు సమీకృత దాణా పంపిణీ చేశామన్నారు. మొదటి విడతలో సిరివరం, కోడిపల్లి, పులమతి గ్రామాల పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో దాణాఅందచేయడం జరిగిందని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు పాడిరైతులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్లో విచ్చలవిడిగా పుస్తకాల వ్యాపారం

- పుస్తకాలను ముద్రించి ఆన్లైన్లో అమ్ముతున్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- కార్పోరేట్ విద్యాసంస్థలపై వేసిన త్రిమన్ కమిటీ ఎటు పోయింది ?
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీచైతన్య స్కూల్ వద్ద ధర్నా

గోరంట్ల, జూన్ 13 ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గోరంట్లలోని శ్రీచైతన్య విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీచైతన్య విద్యా సంస్థ వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, శేషమహేంద్ర మాట్లాడుతూ జిల్లాలో శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రైమరీ, ప్రీ ప్రైమరీ, అనుమతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాలను విద్యాసంస్థలు అమ్మకుండా ఆన్లైన్ ద్వారా జొమాటో, స్విగ్గి రూపంలో ఇంటికి శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యాలు పుస్తకాలను పంపుతున్నారు. అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీకి అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీచైతన్య విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా ఇంటర్నేషనల్ పేరుతో 2 లక్షల రూపాయల నుండి 3 లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్న విద్యా దోపిడి విద్య మాఫియా చేస్తున్నా విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థల వైపు కన్నెత్తి కూడా చూడ కుండా వాళ్ళు ఇస్తున్నటువంటి మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని పేర్కొన్నారు, జిల్లా డిఇఒ నెల క్రితం కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిపైన త్రిమన్ కమిటీ నియమించి వాటిని అరికడతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ త్రిమన్ కమిటీ ఎటువైపు పోయిందని ప్రశ్నించారు. కార్పోరేట్ విద్యాసంస్థల్లో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఒలంపియాడ్ టెక్నో రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసే లక్షల రూపాయల ఫీజుల దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పోరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టకపోతే పెద్దఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, చంద్రశేఖర్, మహేష్, జగన్మోహన్, భరత్, పవన్కుమార్, కార్తీక్, నవీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గుత్తి రైల్వే డీజిల్ షెడ్డు తనిఖీ

గుత్తి, జూన్ 13 ప్రభాతవార్త



డీజిల్ షెడ్డును పిసిఈఈ మోహన్ మీనా తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తిలోని రైల్వే డీజిల్ వరియర్ ఎలక్ట్రికల్ షెడ్డ్ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మోహన్ మీనా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇసిఎం సెక్షన్ను, ఎయిర్ బ్రేక్ సిస్టంను 70 సిమ్లేటర్ టెస్ట్ అండ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలకు 45 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని కార్మికులకు అందచేశారు. అనంతరం షెడ్డు ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదుపరి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎంఇప్రమోద్, ఎడిఎంఇ అశోక్గౌడ, ఇంజనీర్లు గోవిందరాజులు, మనోజ్, చంద్ర, సుంకన్నతో పాటు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుంతకల్లు, జూన్ 13 ప్రభాతవార్త

విద్యుత్ మరమ్మతుల కారణంగా పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు డి-1 సెక్షన్ ఏఇ ప్రసన్నకుమార్ తెలిపారు. సత్యనారాయణ పేట, మిల్ ఏరియా, మార్కెట్యార్డ్ సబ్స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా వుండదని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

అనంతపురం వైద్యం జూన్ 13 ప్రభాతవార్త
లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరం అని అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు అన్నారు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు మొదటిగా అవగాహన కల్పించాలని వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు .అలాగే లింగ నిర్ధారణ కు పాల్పడే స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డెఖాయి ఆపరేషన్స్ నిర్వహించి లింగ నిర్ధారణకు పాల్పడే టువంటి డాక్టర్లను, చట్టాన్ని ఉల్లంఘించిన ఆసుపత్రి యాజ మాన్యాన్ని శిక్షించాలని ఆదేశించారు. నిపుణులైన డాక్టర్ల సూచనలు ప్రిస్క్రి ప్షన్ లేకుండా అబార్షన్స్‌కు సంబంధించిన మందులు అమ్మేటువంటి మం దులు షాపులను గుర్తించి వాటిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్న కు సూచించారు. ప్రభుత్వ సరోజన ఆసుపత్రి డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ అబార్షన్లకు మందులు వేసుకుని గవర్నమెంట్ ఆసు పత్రులకు చివరి నిమిషమునకు వచ్చి గర్భస్రావం అవుతు న్నారు అని ఆర్డిఓకు వివరించారు. ఎవరైతే గర్భస్రావం మాత్రలు మందుల షాపులలో తీసుకుంటారో ఆ షాపులపై ఆకస్మిక దాడులు జర పాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి గైనకాల జిస్ట్, డాక్టర్ శంకర్ నాయక్ పీడి యాస్ట్రీట్, డాక్టర్ శ్రావణి పేథాలజిస్ట్, డాక్టర్ దుర్గేష్ ఆర్డి టి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనువ ఎన్న, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్ ,కే శాంతి లాల్ సిఐ, ఎన్జీవో రెడ్స్ నుంచి అని త, డి ఐ వీఆర్వో ప్రభా వతి, ఐసిడిఎస్ నుంచి సంధ్యారాణి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎం ఆషారాణి, సి వెంకటేష్ డిప్యూటీ హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.



లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై సమీక్ష చేస్తున్న ఆర్డీవో కేశవ నాయుడు

# సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణి

## విద్యతోనే బంగారు భవిష్యత్తు. కన్వీనర్, గ్రామ ఉపాధ్యక్షుడు, స్టోర్ డీలర్

అనంతపురం రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :
సమాజంలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికి విద్య బంగారు భవిష్యత్ అని మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, గ్రామ ఉపాధ్యక్షుడు హుస్సేన్, రాచానపల్లి స్టోర్ డీలర్ పసల ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ లోని ఎలిమెంటరీ స్కూల్ లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను రూరల్ మండలం కన్వీనర్ జింకా సూర్యనారాయణ, గ్రామ ఉపాధ్యక్షుడు హుస్సేన్, రాచానపల్లి స్టోర్ డీలర్ పసల ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రవి,నాగరాజు, గోపాల్, స్కూల్ కమిటీ చైర్మన్ నాగలక్ష్మి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ పాఠశాలలుపునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే విద్యార్థులకు ఖివిద్యార్థి మిత్ర కిట్‌ఖిలు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవడానికి కొన్ని సూచనలు చేశారు. లక్ష్యం పెట్టుకోండి,క్రమబద్ధంగా చదవండి,ప్రతి అంశంపై అవగాహన పెంచుకోండి,ప్రశ్నలు అడగండి, పరీక్షలకు సిద్ధంగా ఉండండి,సమయ నిర్వహణ, ఆరోగ్యకరమైన జీవనశైలి అం శాలు ఉండాలన్నారు. యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లో ఉంటాయన్నారు. ఒక్కో కిట్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోం దనీ తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరై బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగా లని, టీచర్లకు, తల్లిదండ్ర ులకి, ప్రభుత్వ స్కూల్స్‌కి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాక్షిం చారు.ఈ కార్యక్రమంలో హెడ్మా స్టర్, టీచర్స్, గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ష్ణ విద్యామిత్ర కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

# నియోజకవర్గ కేంద్రంలో ఉద్యాన వన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

## - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త
నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యాన పంటలు అరటి, చీని, నిమ్మ, జామ, రేగు, నల్లనేరెడి, సపోట, చింత, డ్రాగన్ ఫ్రూట్ అంజూర, చామంతి లిల్లీపూలు, మునగకాయలు, దానిమ్మ లాంటి ఉద్యాన పంటలన్నీ పండిస్తున్నారని అందువలన నియోజకవర్గ కేంద్రంలో ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా, మండల వ్యాప్తంగా హార్టికల్చర్ అధికారులు, రైతులకు అందించే ప్రోత్సాహకాల గురించి తెలుసుకోవాలన్నా, మూడు నాలుగు మండలాలకు ఒకే ఒక ఉద్యాన శాఖ అధికారి ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నియోజ కవర్గ కేంద్రంలో ఉద్యాన శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అన్ని మండలాలకు రెగ్యులర్ ఉద్యాన శాఖ అధికారులను నియ మించాలని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులకు ఉచిత బోర్లు వేయాలని ఉద్యాన పంటలకు ఉచిత పంటల భీమా అమలు విధానాన్ని తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, మండల కార్యదర్శి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రామాంజినే యులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రైతు సంఘం నేతలు

# .ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం

## -ఎంపిడిఓ భాస్కర్




మాట్లాడుతున్న డాక్టర్ రమేష్



హాజరైన సచివాలయ ఉద్యోగులు

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త
యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగు పడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామం ఫిజియో థెరఫీ ఇన్స్ట్యూట్ నుంచి డాక్టర్ రమేష్, డా.సంతోష్‌కుమార్ హాజంయ్యారు. ఈ సందర్భంగా వారు సచివాలయ ఉద్యోగులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యోగాసనాలు మన సాంస్కృతి, సంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల న్నారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల సంతోషం, ఆరోగ్యంగా ఉంటూ ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరు యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ నెల 21వ తేదిన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తప్పకుండా హాజరు కావాలన్నారు.

# మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి రామ మోహన్ రెడ్డి

అనంతపురం వైద్యం జూన్ 13 ప్రభాతవార్త
మద్యం షాపుల దరఖాస్తుల కోసం ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి రామమోహన్ రెడ్డి తెలియజేశారు. మద్యం షాపుల కోసం రీ నోటిఫికేషన్ ఉత్తర్వులు వెలువడినట్లు నేటి నుండి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉన్న మద్యం షాపుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. దరఖాస్తు కోసం జిల్లాలో ఎక్కడైనా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తాడపత్రి మున్సిపాలిటీలో 3. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 1. పెద్దవడుగూరు 1. ఈ ప్రాంతాల్లోని షాపుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా దరఖాస్తుదారుడు రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయవలసింది ఉందన్నారు. ఈనెల 19 తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలియ జేశారు. అదేవిధంగా ఈ నెల 21వ తారీకునా.జిల్లా కేంద్రంలోని ఈఎస్ కార్యాల యంలో లాటరీ నిర్వహణ కార్యక్రమం నిర్వహించనట్లు ఆయన తెలియజేశారు.

# రూరల్ మండల నూతన ఏవోగా వెంకట కుమార్ బాధ్యతల స్వీకరణ.



నూతన ఏవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకట కుమార్



నూతన ఏవోకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఈవోలు

అనంతపురం రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :
అనంతపురం రూరల్ మండలం వ్యవసాయ శాఖ అధికారిగా వెంకట కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఏవో బాధ్యతలు స్వీకరించిన వెంకట కుమార్ కు ఏఈవోలు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవో వెంకట కుమార్ మాట్లాడుతూ మండలంలోని రైతులందరికీ నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే ప్రతి సబ్సిడీ పథకమును రైతులకు అందజేస్తామన్నారు. అదేవిధంగా మండలంలోని ఏఈవోలు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో కలిసికట్టుగా పనిచేసి రైతుల సంక్షేమానికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మురళీకృష్ణ, అలేఖ్య, భాగ్యశ్రీ, మల్లికార్జున, రైతు సేవ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# .రైతులందరూ ఈకెవైసి చేయించుకోవాలి ఏఓ అన్వేష్‌కుమార్



ఎన్.అన్వేష్ కుమార్

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త
మండల వ్యాప్తంగా ఉన్న రైతులు అందరూ అన్నదాత సుఖీభవ పథకం పొందడానికి వారి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఇకెవైసి చేయించ ుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ తెలిపారు. పిఎం కిసాన్ వస్తున్న రైతులతోపాటు ప్రతి రైతు కూడా అన్నదాత సుఖీభవ కోసం తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని మండల వ్యాప్తంగా 8,258 మంది రైతులు అర్హులుగా ఉన్నట్లు తెలిపారు.

# టిడిపి నాయకుడు సలకం చెరువు ఈడిగ శ్రీనివాసులు మృతి



ఈడిగ శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని సలకం చెరువు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు జిల్లా టిడిపి పార్లమెంట్ కోశాధికారి ఈడిగ శ్రీనివాసులు గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం సలకం చెరువులోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఈయనకు కుమారుడు సాయి, కూతురు దివ్యశ్రీ, భార్య లక్ష్మిదేవి ఉన్నారు. ఆయన మృతి పట్ల మండల టిడిపి నాయకులు సలకం చెరువు టిడిపి నేతలు, కార్యకర్తలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న నిదనవాడ గ్రామస్తులు

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని నిదనవాడ గ్రామ సమీపంలో పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలి స్తున్న ఇటాచిని, టిప్పర్లను నిదన వాడ గ్రామస్తులు రైతులు పలువురు వెళ్లి ఇసుక వ్యాపారస్తులను అడ్డు ుని తీవ్రంగా వాగ్వాదం జరగడ ంతో విషయం తెలుసుకున్న పోలీసులు వెళ్లి గ్రామస్తు లకు, అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారితో మాట్లాడి అనుమతులు లేకు ండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే తమ దృష్టికి తీసుకుని రావాలని గ్రామస్తులకు వారు తెలిపారు.



టిప్పర్లను అడ్డుకుంటున్న నిదనవాడ గ్రామస్తులు

# ఎండోమెంట్ బహుమతి కోసం రూ. లక్ష విరాళం

అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త
ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎండోమెంట్ బహుమతి ఇవ్వడానికి స్వర్గీయ రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీని కలసి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఏటా రమేష్ రెడ్డి పేరున ఎండోమెంట్ బహుమతి ఇవ్వాలని ఆయన భార్య మాధవి, కుమారుడు రోహన్, మామ నంజిరెడ్డి కోరారు. స్వర్గీయ రమేష్ రెడ్డి ఇదే కళాశాలలో రాజనీతి అధ్యాపకులుగా పనిచేసి పెనుగొండ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నప్పుడు అనారోగ్య కారణాలతో మరణించారు. స్వర్గీయ రమేష్ రెడ్డి ఎందరో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, మాజీ ప్రిన్సిపల్ రంగస్వామి, ఎండోమెంట్ బహుమతి ఇంచార్జ్ రఘురాములు, ఏఓ రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న దృశ్యం

# భక్తిశ్రద్ధలతో గంధం-ఉరుసు

బుక్కరాయసముద్రం జూన్ 13 ప్రభాతవార్త
హిందూ,ముస్లిం సోదరులకు ప్రతీకగా నిలిచిన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చెరువు కట్ట పై వెలసిన దైవస్వరూపులు హాజరత్ సయ్యద్ ఖాదర్ మోహిద్దీన్ షా ఖాద్రి సాహెబ్ గంధం,ఉరుసు వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పూలచాందిని డెకరేషన్లతో డప్పుల వాయిద్యాలతో అనంతపురం జిల్లా కేంద్రం నుండి గంధం దర్గా ప్రాంగణానికి చేరింది.బనగానపల్లి సాహెబ్ కుమా ర్లు హాజరత్ సయ్యద్ హుస్సేన్ బాదుషా యముని వారిచే సలాం ఫాతెహా ఖానీ నిర్వహించారు.అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో మిఠాయి దుకాణా లు,గాజులు, పిల్లల ఆటవస్తువులు తినుబండా రాల అంగళ్లు వెలిసాయి.ప్రత్యేక గాయాకులచే గొప్ప ఖవాలి పోటీని నిర్వహించారు.



హాజరత్ సయ్యద్ ఖాదర్ మోహిదీన్ స్వాములవారు

# కౌన్సిలింగ్ కేంద్రంలో బాషోపాధ్యాయులు ధర్నా

అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త
డిఇఓ పూల్ ఉన్న భాషా పండితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్జిటి టీచర్ల కౌన్సిలింగ్‌లో ఉదయము నుండి సాయంత్రం వరకు బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ…2019 నవంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాషోపాధ్యాయులు (తెలుగు ,హిందీ,ఉర్దూ,సంస్కృతం తమిళ ,కన్నడ, ఒరియా) ఉన్నతీకరణ జరిగిందన్నారు. అందులో ఆనాటి ప్రభుత్వం 2017 లో ఇచ్చిన జిఓ ఎంఎస్ నెం.91ను పక్కన పెట్టి ఉపాధ్యాయ సంఘ నాయకులు బల వంతం మూలాన గత ప్రభుత్వం 2019 నవంబర్‌లో జిఓ ఎంఎస్ నెం. 77ను ప్రవేశపెట్టి ఇందులో ఎల్‌పి ఉపాధ్యాయులకి చోటు కల్పించి, అర్హులైన భాష పండితులను పక్కకు నెట్టి ,కనీసం వారికి ఉన్న ఎల్‌పి కేడర్ కూడా లేకుండా చేశారని, అటు ఎల్‌పి వ్యవస్థ లేదు, ఇటు ఉన్నతీకరణ జరగలేదన్నారు. మరి వారు ఏ ఉపాధ్యాయులో అర్థం కాదని, ఈ విధంగా వింత పోకడలుకు దారి తీశారన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు సార్లు బదిలీలు, ఎప్పుడు అంటే అప్పుడు వర్క్ అడ్జస్మెంట్‌ల పేరుతో వివిధ రకాల వారికున్న ఏ కనీస సౌకర్యం లేకుండా చేస్తున్నారన్నారు. ఈ విషయం పై పండితులు హై కోర్టు లో కేసు వెయ్యడంతో అది 2024 డిసెంబర్ 20న జస్టిస్ మన్మథ రావు ధర్మాసనం (సింగల్ బెంచ్ )తుది తీర్పు పండితులకి అనుకూలంగా, వారికి 2019 నుండి అన్ని రకాల రావాల్సిన సౌకర్యాలు కల్పించి ప్రమోషన్ 3 నెలల గడువులో ఇవ్వాలని ఆదేశి ంచారన్నారు. అయితే ఈ విషయాన్ని పలుమార్లు విద్యా శాఖ ఉన్నతాధికారులను కోరగా.. ఖాళీలు లేవని, సెలవుల్లో చేస్తామనే అలసత్వం కారణంగా దానిని నమ్మి మిన్నకుండి పోయారన్నారు. ఆ గడువు కాస్త ముగిసి చివరి నిమిషంలో వేసవి కాల సెలవు రోజు వస్తుందనే చివరి రోజు హై కోర్టులో మళ్ళీ ఎల్‌పి ఉపాధ్యాయ సంఘాలు అదే స్టేటస్ కో తెచ్చి మళ్ళీ సమస్యను మరింత జటిలం చేసి భాషో పాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. ఈ విష యాన్ని ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తే వీరికి తెలుగు భాష దినోత్సం రోజున ముఖ్యమంత్రి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన సంగతి కూడా ఇంత వరకు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా దీనిపైన విద్యాశాఖ మంత్రి , ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని కోరారు.



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

# నేడు పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అనంతపురం కల్చరల్, జూన్ 13 ప్రభాతవార్త
అనంతపురం నగరంలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలకొన్నత పాఠశాలలో చదివిన 1979 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు మళ్లీ ఒక్కచోట చేకూరనున్నారు. 46 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు పూర్వపు విద్యార్థులు తెలియజేశారు. జూన్ 14 (శనివారం)న ఉదయం 10:00 గంటల నుండి పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ కలయిక ముఖ్య ఉద్దేశం మునుపటి మిత్రులను కలుసుకోవడం, గురువులకు కృతజ్ఞతలు తెలుపడం, పాఠశాల స్వర్ణయుగాన్ని గుర్తు చేసుకోవడం. ఆ రోజులు.. ఆ మిత్రులు.. ఆ జ్ఞాపకాలు అన్నీ పునఃజీవించనున్నాయని వారు తెలియజేశారు. విద్యార్థి దశలోని అమూల్య అనుభూతులను మళ్లీ పంచుకునే అవకాశంగా ఈ కలయికను భావిస్తున్నారు. ఈ 46 సంవత్సరాల ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు తమ గురువులకు స్వాగతం – సుస్వాగతం తెలుపుతున్నారు. మా గురువులకు సన్మానం చేసి సత్కరించే కార్యక్రమం ఎంతో ఆదరణీయంగా ఉండనుంది. ఈ కలయికకు పూర్వ విద్యార్థులు, మరియు గౌరవనీయ అధ్యాపకులంతా హాజరుకావాలని నిర్వాహకులు కృష్ణ మూర్తి, మునిసిపల్ ఆఫీస్, ఇంజనీర్ సుధాకర్ బాబు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రిటైర్డ్, ఆచార్య సత్యనారాయణ, సుదర్శన్ రెడ్డి, జహీర్, సంధాని, రాజశేఖర్, సీన, మురళి, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, ధనుంజయ తదితరులు కోరుతున్నారు.

**CHANGE OF NAME**
I, MOHAMMAD ABDUL FAYAZ (OLD NAME) residing at Door No- 3/36, Gadang Street Penukonda, Sri Satya Sai District AP -515110, Change of my name as MOHAMMAD ABDUL FAYAZ (OLD NAME) to **MOHAMMED ABDUL FAYAZ AHAMED** (NEW NAME) hence forth My Name being called as **MOHAMMED ABDUL FAYAZ AHAMED** for all Purposes.

**CHANGE OF NAME**
I, MOHAMMAD BHUSHRA THASNEEM (OLD NAME) residing at Door No - 3/36, Gadang Street Penukonda, Sri Satya Sai District AP -515110, Change of my name as MOHAMMAD BHUSHRA THASNEEM (OLD NAME) to **ANUGULA BUSHRA TASNEEM** (NEW NAME) hence forth My Name being called as **ANUGULA BUSHRA TASNEEM** for all Purposes, D/o MOHAMMED ABDUL FAYAZ AHAMED.

# సాదారణ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం జూన్ 13 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన మండల సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గత మూడునెలలనుండి వివిద ప్రభుత్వ శాఖలద్వార మండలంలో జరిగిన అభివృద్ది సంక్షేమ పథకాలగురించి వివరిస్తూ సాదించిన నివేదికలను సమావేశంలో వివరించారు.ఇందులో ముఖ్యంగా వ్యవసాయం,ఉపాధిహామి పనులు, భూమి సమస్యలు(రెవెన్యూ),హౌసింగ్,,ఆరోగ్యసేవలు,తాగు నీరు,రోడ్లు, అంగన్వాడి,పశువైద్యం తదితిర అంశాల పై సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుణ్యవతి ,ఎంపిడిఓ సల్మాన్,వైస్ ఎంపీపీ రామ్‌గోపాల్, వ్యవసాయ అధికారి శ్యామ్‌సుం దర్‌రెడ్డి,ఏపిఓ సుజాత, హౌసింగ్ డిఇ రామూర్తి, ఆర్‌డబ్ల్యూయస్ ఎఇ నాగేంద్ర, ఉద్యానశాఖ అదికారి శైలజ, పిఆర్ ఎఇ మద్దిలేటి ,బుక్క రాయ సముద్రం పంచాయితీ కార్యదర్శి టి.పెద్దశ్రీ నివా సులు తోపాటు పంచాయితీ కార్యదర్శిలు విఆర్‌ఓలు వివిదశాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితి రులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద మృతులకు వైఎస్‌ఆర్సిపి నివాళి



విమాన ప్రమాద మృతులకు నివాళలర్పిస్తున్న వైసిపీ నాయకులు

బుక్కరాయసముద్రం జూన్ 13 ప్రభాతవార్త
భారతదేశాన్ని కన్నీటితో కుదిపేసిన అహ్మదాబాద్ విమాన ప్రమాదం మృతులకు శుక్రవారం సాయంత్రం వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ఘనంగా నివాళుర్పించింది. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొవ్వొత్తులతో విమాన ప్రమాద మృతులకు ఘననివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యలకు మనోధైర్యాన్ని కలగాలని చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో విమాన ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలుచేపట్టాలి .విమాన సర్వీసులు ఎప్పటికప్పుడు పరిశీలించితగు చర్యలు చేపట్టాలి.దేశంలో పాత విమానాలను గుర్తించి వాటిని సాంకేతిక లోపాలు ఎక్కడున్నాయో సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి నీలం భాస్కర్, బుక్క రాయ సముద్రం సర్పంచు పార్వతి,చెదుళ్ళ సర్పంచు శ్రీనివా సురెడ్డి,పూల నారాయణ స్వామి, బయపరెడ్డి, లక్ష్మినారాయణ,రాజా,రోటరీపురం గంగరాజు ,పెద్దకొం డయ్య,పూల ప్రసాద్,గాంధీనగర్ ఆది, నాగలింగ,పూల రవి, సత్య నారాయణ,విజయ్‌కు మార్, పవన్ సాయి, కుళ్ళాయప్ప,సత్యనారాయణరెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

**SALE PROCLAMATION-CUM-E-Auction**
**GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE, DEPARTMENT OF FINANCIAL SERVICES, DEBTS RECOVERY, TRIBUNAL-2-AT HYDERABAD,**
**1St Floor, Triveni Complex, Abids, HYDERABAD-500001, Ph:040-24756467.**

**RP No.1136 of 2024** **Date: 02.06.2025**

**PROCLAMATION OF SALE UNDER RULES 38.52(2) OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961 READ WITH THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993**

**(CH 1) Union Bank of India**
**Dharmavaram Branch,**
**Rep By its Manager.**
**Certificate Holder**

**(CD 1) Sri C. Naga Govardhan,** S/o C. Gopi Mohan,
D.No: 10-515, Peta Basavanna Katta Veedhi, Dharmavaram, Sri Satya Sai District, Anantapur- 515671.
**Also At:**
25-650-31 to 50, Flat No.304, Residency, Parthasardhi Nagar, Dharmavaram, Sri Satya Sai District, Anantapur-515671.
**Also At:**
17-458, Car Street, Dharmavaram, Satya Sai District-515761, Andhra Pradesh.
**(CD 2) J.Lakshmi,** W/o Sri J. Ramanaiah, Occ: Not Know, Flat No.304, KK Residency, Prathasardhi Nagar, Dharmavaram, Sri Satya Sai District, Ananathapur-515671.
**Certificate Debtors**

WHEREAS a Recovery Certificate bearing **RP No.1136/2024** dated **12.12.2024** was issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal-II, Hyderabad, under Sec.19 (22) of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993.
WHEREAS The undersigned initiated recovery proceedings in **RP No.1136/2024** for recovery of **Rs.21,85,177.44 (Rupees Twenty One Lakhs Eighty Five Thousand One Hundred Seventy Seveny and Paise Forty Four Only)** with interest, costs, etc specified in the Recovery Certificate aforesaid and the Second and Third Schedules to the Income tax Act, 1961, from the Certificate Debtors.
And whereas the undersigned has ordered the sale of the mortgaged/attached property mentioned in the schedule annexed hereto in satisfaction of Recovery Certificate.
and Whereas on the **16.07.2025** (the date fixed for sale), there will be due there under a sum of **Rs.21,85,177.44 (Rupees Twenty One Lakhs Eighty Five Thousands One Hundred Seventy Seveny and Paise Forty Four Only)** (Decree Amount) plus interest and cost payable as per Recovery Certificate issued by Hon'ble Presiding Officer, DRT (less amount already recovered, if any) **from C. Naga Govardhan & Another.**
NOTICE is hereby given that in the absence of any order of postponement, the said property shall be sold on **16.07.2025** by e-auction and the bidding shall take place through **"Online Electronic Bidding"** through the website **www.baanknet.com** by the Service Provider **"PSB ALLIANCE BAANKNET"** & **Contact No:+91 8291220220, Mail id: support.baanknet@psballiance.com.**
For more details contact **A. Janakiram Naik Angot, Senior Manager, Union Bank of India, Dharmavaram, Mobile No.9493390393 Mail Id:ubin0801011@unionbankofindia.bank** for query, inspection of Schedule Property perusal of copies of the title deeds and latest Encumbrance Certificate to exercise due diligence and satisfy themselves about title of the property under Auction Sale.

**TERMS AND CONDITIONS**

1. The sale will be of the immovable property as mentioned in the schedule.
2. The reserve price below which the properties shall not be sold is **Rs.21,44,000/-**
3. The properties will be put for auction on **16.07.2025 from 02:30 PM to 03:00 PM**.
4. No Officer or other person, having any duty to perform in connection with this sale shall however, either directly or indirectly bid for, acquire or attempt to acquire any interest in the property sold. The sale shall be subject to the conditions prescribed in the Second Schedule to the Income Tax Act, 1961, and the income tax certificate proceedings Rules 1962, the rules made there under.
5. Bidders are advised to go through the website **www.baanknet.com** for detailed terms and conditions of auction sale, procedure and application form etc.. before submitting their Bids for taking part in the e-auction sale proceedings.
6. The particulars specified in the annexed schedule have been stated to the best of the information of the undersigned but the undersigned shall not be answerable for any error, mis-statement or omission in the proclamation.
7. The highest bidder shall be declared to be the purchaser of the property provided always that he is legally qualified to bid and provided further that the amount bid by him is not less than the reserve price. It shall be in the discretion of the undersigned to decline acceptance of the highest bid when the price offered appears so clearly inadequate so as to make it inadvisable to do so.
8. The EMD to the extent of **10% reserve price** shall be deposited by the bidder by **14.07.2025** either by **RTGS/NEFT/Funds** Transfer to credit of **Account No.010111980050000 Name of the Account: Inward RTGS and IFSC Code: UBIN0801011 or by Demand Draft/Pay Order in favour of "Registrar", DRT-2, Hyderabad".**
9. **The successful bidder shall have to pay 25% of the purchase consideration after adjustment of 10% EMD on being knocked down by next day i.e by 3.00 PM in the said account as per details mentioned in Para 8 above. If the next day is Holiday or Sunday, then on next working day. Balance 75% of the purchase consideration is to be remitted within 15 days from the date of auction.**
10. In addition to the above, the purchaser shall also deposit poundage fee with **Registrar, DRT-2, Hyderabad @ 2% up to Rs.1000/- and @ 1% of the excess of the said amount of Rs.1000/- through DD in favour of "Registrar DRT-2, Hyderabad".**
11. In case of default of payment within the prescribed period, the deposit, after defraying the expenses of the sale, may, if the undersigned thinks fit, shall be forfeited to the Government and the defaulting purchaser shall forfeit all claims to the property or to any part of the sum for which it may subsequently be sold. The property shall be resold, after the issue of fresh proclamation of sale.
12. Purchaser bidding for the property shall ensure to abide by the prevailing applicable laws. The property is being sold on. **"As is where is" and "As is what is" condition.** The bidders should make their own enquiries regarding ownership, encumbrances, charges or statutory dues such as taxes etc., with respect to the property. It shall be deemed that the bidders have done their own due diligence before submitting the bids.
13. The property is being sold on **"As is where is & As is what is basis"**
14. **The undersigned reserves the right to accept or reject any or all bids if found unreasonable or postpone the auction at any time without assigning any reason.**

**Specification of Property**
**SCHEDULE-A**

**(Property in the name of Sri Chinduluri Naga Govardhan S/o Sri Chinduluru Gopi Mohan Covered by Documents No.4088/2019 of SRO Dharmavaram)**
Flat No.304 in the third floor build up area **1010.38 Sq.feets** undivided share of land **36.75 Sq.Yds out if 6730.85 sgt or Ac.15.52 cents in K.K. Mansion, door Nos.25/650-31 to 50** in Survey No.545-2 situated at R.D of Hindupur S.R.D of Dharmavaram within the Dharmavaram Municipal limits, Municipal Ward 25, Parthasarathi Nagar, **bounded by: East:** Open to Sky, **West**: Flat No.303 and passage Connecting to this Flat, **South:** Open to Sky, **North:** Flat No.305.

**Details of Auction**

| Date of Auction | Last Date of Bid Submission | Time of Auction | Reserve Price | 10% EMD Amount | Bid Increment Amount |
|---|---|---|---|---|---|
| 16.07.2025 | 14.07.2025 | 02:30 PM To 03:00 PM | Rs. 21,44,000/- | Rs. 2,14,400/- | Rs.1,00,000/- |

Given under my hand & seal of this Tribunal at on this **2nd day of June, 2025.**
**(Prasant Kankrania)**
**Recovery Officer, Debt Recovery Tribunal-2, Hyderabad-500001.**

# బళ్ళారి చిక్కజాజురు రైల్వే డబ్లింగ్ పనులకు ఆమోదం పై కాలవ హర్షం

## ప్రధాని, రైల్వే మంత్రులకు ధన్యవాదాలు - రాయదుర్గం గార్మెంట్ రంగం మరింత అభివృద్ధికి అవకాశం - రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం టౌన్, జూన్ 13 ప్రభాతవార్త

బళ్ళారి చిక్కజాజూరు మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం పట్ల రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు హర్షం వ్యక్తపరిచారు. రూ.3340కోట్ల పనులకు ఆమోదముద్ర వేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లకు ధన్యవాదాలు, కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి వి.సోమన్నకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. బళ్ళారి నుండి ఓబుళాపురం, సోమలాపురం, రాయ దుర్గం, మొలకాల్మూరు, చెళ్ళకేరే, బాలేనహళ్లి మీదుగా చిక్కజాజూరు వరకు దాదాపు 185 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులు జరుగుతాయని వివరిం చారు. అందులో రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపు 50 కిలోమీటర్లకు పైగా విస్తరణ ఉంటుందన్నారు. డబ్లింగ్ పనులు పూర్తయితే రవాణా సౌక ర్యాలు మెరుగై రాయదుర్గం టెక్స్ టైల్ రంగం విస్తరణ, అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. హోస్పేట్ బళ్ళారి ప్రాంతంలో పారిశ్రా మిక ప్రగతికి, బళ్లారి చిత్రదుర్గ మధ్య మైనింగ్ రవాణ కు ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. మంగ ళూర్ పోర్ట్, హైదరాబాద్ నగరాలకు రవాణా విస్తరణ తో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి వేగం పుంజుకో వడంతో పాటు పర్యాటకంగాను ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.



ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు

# చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, జె.సి అశ్మిత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

తాడిపత్రిటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రకటించిన ముఖ్యమైన పథకంలో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని ఓంశాంతినగర్ 7వవార్డు ఎలిమెంటరీ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం 7వవార్డు కౌన్సిలర్ కె.గౌసియా, వార్డు ఇన్‌చార్జ్ హాజీవలి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గౌసియా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలను అందించి మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు మా ప్రభుత్వం ముందుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, హబీబ్ చున్ను తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# అర్హులందరికీ తల్లికి వందనం పథకం అందేలా చూస్తాం

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి తల్లి ఖాతాకి తల్లికి వందనం పథకం అందేలా చూస్తామని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం అందేలా అన్ని శాఖల అధికారులు సహకరించాలన్నారు. వివిధ కారణాల చేత అనర్హతగా ప్రకటించిన జాబితాను పునర్ పరిశీలించి అర్హులందరికీ పథకాన్ని వర్తింపచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంపై పది రోజుల గడువులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రజలకు అవగాహన కల్పించి అర్హత వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామిరెడ్డి, ఆర్టీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంఇఒ నాగరాజు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు - సర్పంచు శివరామయ్య

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని సర్పంచు శివరామయ్య పేర్కొన్నారు. మండలంలోని చింతకుంట, కందికాపుల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన విద్యామిత్ర కిట్లను శుక్రవారం సర్పంచు శివరామయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతోం దని, 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎంతోమంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు.

నేను కూడా ఈ పాఠశాలలో చదివానన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసే కిట్లపై ఎటువంటి రాజకీయ చిహ్నాలు, రంగులు, నాయకుల ఫోటోలు కనిపించకుండా కేవలం ప్రభుత్వం పంపిణీ చేసింది అనే ఒక లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది ప్రభుత్వ కళాశాల్లోని ఇంటర్మీ డియట్ విద్యార్థులకు కూడా పాఠ్యపుస్తకాలను సరఫరా చేయాలనుకోవడం శుభ పరిణామమ న్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం మాదిరి ప్రభుత్వ పథకాలకు వారి పేరు మీద జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన అనే లేకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరి పేర్లు లేకుండా కొంతమంది మహోన్నతమైన వ్యక్తుల పేర్ల మీద ఈ పథకాలను తీసుకురావడం హర్షించతగ్గ విషయమన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి 15 వేలు అందిస్తామని చెప్పి పాఠశాలలు ప్రారంభంలోనే తల్లుల ఖాతాల్లో జమచే యడం చాలా సంతో షంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబులేసు, శివమల్లారెడ్డి, పూర్వ విద్యార్థి వెంకటరామిరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యామిత్ర కిట్టును పంపిణీ చేస్తున్న సర్పంచు శివరామయ్య

# శ్రీరాజరాజేశ్వరిదేవికి ప్రత్యేకపూజలు

తాడిపత్రిటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వున్న పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పహారాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం



శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతులకు ఘన నివాళి

నల్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త.

నిన్న అహమ్మదాబాద్ లోని విమాన ఆకస్మిక ప్రమాదంలో260. మంది మృతి చెందడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల కేంద్రాల్లో విమాన ప్రమాద మృతులకు సంతాపం ప్రకటించాలని పిలుపునివ్వడంతో కదిరి నియోజకవర్గ వైసిపి పార్టీ సమన్వయకర్త మక్బుల్ అహ్మద్ గారి ఆదేశాను ప్రకారం మృతి చెందిన వారికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వైసిపి కార్యకర్తలుతొ శుక్రవారం సాయంకాలం బస్టాండ్ కూడలి వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ. అహ్మదాబాద్ విమాన ప్రమాదం దురదృష్టకరమైన సంఘటన అని. నిస్సహాయ స్థితిలో ఒకేసారి అంత మంది మృతి చెందడం కరమైన సంఘటనని .కేంద్ర ప్రభుత్వం పౌర విమాన శాఖ మంత్రిని రామ్మోహన్ నాయుడు అని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ. క్షత గాత్రులు త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలొ ఎంపిటీసీ కోనపల్లి రమణా రెడ్డి. సర్పంచ్ హైటెక్ రమణ. మైనార్టీ నాయకులు నజీర్. రాజప్ప. మంజునాథ. హరి. ఆదిమూర్తి. గోవింద్ రెడ్డి. వీరారెడ్డి. మహేశ్వర్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. పర్వతరెడ్డి. సుకూర్. నరసింహారెడ్డి. మన్సూర్. ఫయాజ్. లతోపా టు పలువురు పాల్గొన్నారు.



మృతులకు ఘన నివాళి అర్పిస్తున్న దృశ్యం

# ఉదిరిపికొండ గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చిన పయ్యావుల సోదరులు

కూడేరు, జూన్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు, గ్రామంలో తాగునీటి కొరకు మండల అధికారులు,కానీ ప్రజా ప్రతినిధులు గాని నీటి సమస్యపై ఎవరూ దృష్టి సారించలేకపోవడంతో గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున బళ్లారి రోడ్డు జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ విషయం గ్రామంలోని తెదేపా నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే అధికారులను అప్రమత్తం చేసి త్రాగునీటి కోసం బోరు వేయించడం ఆ బోరు నందు నీరు పుష్కలంగా సమృద్ధిగా రావడంతో, వెంటనే బోరు నుండి మోటర్ పంప్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గంగపూజ చేసి నీటిని బయటికి మోటార్ పంపుద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య గ్రామంలో నెలకోవడంతో బోరుకు మోటర్ ను బిగించడం వల్ల నీరు పుష్కళంగా ఉబికి రావడం చాలాసంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన పయ్యావుల సోదరులకు గ్రామంలోని ప్రజలు, మహిళలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్ నాగదివ్య, పంచాయతీ సెక్రెటరీ పరమేష్ లతో పాటు టీడీపీ నాయకులు పోల మహేష్, పాల వెంకటేష్, ధనుజయ, వీరుపాక్షి, వీరభద్ర, మహబూబ్ బాష, రాము,భం భం స్వామి, రమేష్,నూర్ బాష, సన్నప్ప, పక్కిరప్ప, బీజేపీ ఎర్రిస్వామిలతో పాటు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.



గంగ పూజ చేసి నీటిని మోటార్ ద్వారా బయటికి పంపించేసిన దృశ్యం..

# బదిలీపై వెళుతున్న సూర్యహరిబాబుకు ఘనసన్మానం

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

పుట్లూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న ఎం.సూర్యహరిబాబును స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పుట్లూరు మండలం నుండి గార్లదిన్నె మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కాత్యాయని, వి.ఎ.ఏలు రామలక్ష్మి, భార్గవి, సర్ఫరాజ్, సుమతి, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళుతున్న సూర్యహరిబాబును సన్మానించిన దృశ్యం

# గొర్రెలకాపరిని ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఏపి కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలో కుక్కలదాడిలో దాదాపు 50 గొర్రెలు మృతి చెంది తీవ్రంగా నష్టపోయిన గొర్రెల కాపరి తలారి శ్రీనివాసులును ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల దాడిలో 50 గొర్రెలు మృతి చెందడంతో దాదాపు 5 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందన్నారు. గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్న శ్రీనివాసులును ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# గొర్రెల మందపై వీధి కుక్కలు బీభత్సవం

## -35 గొర్రెలు మృతి

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

గొర్రెల మందపై వీధి కుక్కలు బీభత్సం చేసి 35 గొర్రెలను చంపిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకొంది. వివరాలు ఇలా వున్నాయి. పుట్లూరు మండల కేంద్రానికి చెందిన తలారి శ్రీనివాసులు గొర్రెలను పెంచుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా శుక్రవారం ఉదయం గొర్రె పిల్లలకు మేతకోసం ఆకు తీసుకుని రావడానికి వెళ్ళాడు. అయితే గొర్రెల మంద వద్ద ఎవరూ లేకపోవడంతో దాదాపు 6 వీధికుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. ఈ దాడిలో 35 గొర్రెలు మృతి చెందాయి. దీంతో దాదాపు 4 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని భాధితుడు బోరున విలపించాడు. విషయం తెలుసుకున్న ఎంపిడిఓ అలివేలమ్మ సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన ఘటనపై ఆరాతీశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు శ్రీనివాసులు కోరుతున్నాడు.



కుక్కలదాడిలో మృతి చెందిన గొర్రెలు

# రూరల్ పోలీస్‌స్టేషన్‌లో వాహనాల వేలం పాట

తాడిపత్రిటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్ లో శుక్రవారం 15 వాహనాలకు వేలంపా టను డిప్యూటి తహశీల్దార్ సోమశేఖర్, జిసిటిఓ జిలాన్, సిఐ శివగం గాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలంలో ప్రభు త్వానికి 57,820 రూపాయల ఆదాయం సమకూరినట్లు సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

# అనుమానాస్పద మృతి కేసు ఛేదింపు

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొండాపురం గ్రామంలో సంగీత అనే మహిళ గత ఏడాది అక్టోబర్ 15వతేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం సిఐ సత్యబాబు వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా దుబల్‌గుడి గ్రామానికి చెందిన సంగీత ఆమె భర్త నాగరాజుతో కలిసి బ్రతుకుదెరువు కోసం పుట్లూరు మండలం ఏ.కొండాపురంకు వచ్చి ఒక హోటల్‌లో కూలి పనిచేసుకునేవారన్నారు. భర్త నాగరాజు భార్య సంగీతపై అనుమానం వుండడంతో ఆమె గొంతు నులిమి పారిపోయాడు. అప్పట్లో అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా భర్తే హత్య చేసినట్లు రుజువు కావడంతో భర్త నాగరాజును ఏ.కొండాపురం గ్రామంలో అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటనరసింహం, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్ఐలు

# ఆలయం అభివృద్ధికి సహకరించండి

యాడికి, జూన్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీపాండురంగస్వామి ఆలయాన్ని పునర్నిర్మిం చడానికి భక్తులు తమ వంతు ఆర్థిక చేయూతనందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. దాదాపు వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకుందని గ్రహించిన భక్తులు తమ వంతుగా ఆలయం అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా సత్యనారా యణ కుటుంబ సభ్యులు 25 వేల రూపాయలు, మెటికల కుల్లాయప్ప 5 వేల రూపాయలు విశ్వనాథ్ 5116, డాక్టర్ నాగేంద్ర 5116 రూపాయలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఆన్లైన్ ద్వారా అందచేశారు. అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించే భక్తులు 9866921026, 9014147855 నంబర్లకు ఫోన్ పే ద్వారా పంపగలరని వారు కోరారు.



శ్రీపాండురంగ స్వామి ఆలయం

# అన్నదాత సుఖీభవకు ఈకెవైసి తప్పనిసరి

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతులందరూ ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయని తెలిపారు. పుట్లూరు మండల వ్యాప్తంగా వున్న రైతులు అన్నదాత సుఖీభవ కోసం వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రంలో ఈకెవైసి చేయించుకోవాలన్నా రు. పుట్లూరు మండల వ్యాప్తంగా 8255 మంది రైతులు అన్నదాత సుఖీ భవ పథకం కింద ఈకెవైసి చేయించుకోవాల్సి వుందని ఆమె తెలియచేశారు.



ఈకెవైసి చేయిస్తున్న వ్యవసాయ సిబ్బంది

# సిఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

తల్లికి వందనం పథకం అమలు పట్ల మండల ప్రజలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. తల్లికి వందనం పథకం అమలు చేయడం పట్ల కడవకల్లు గ్రామంలో టిడిపి నాయకులు గోవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో పిల్లల తల్లులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంటిలో ఎంత మంది పిల్లలు వుంటే అందరికి తల్లికి వందనం పథకం డబ్బులు తల్లుల ఖాతాకు జమ కావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఆనందం వ్యక్తం చేస్తున్న పిల్లల తల్లులు

# నీళ్ళు వచ్చేలోపు నిర్మాణాల పూర్తి సాధ్యమేనా..?!

**మొదటిపేజి తరువాయి....** అడ్డుగా వేసి పీఏబీఆర్‌కు నీటి తరలింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో రెగ్యూలేటర్ నిర్మాణానికి 3.3 కోట్ల రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు తయారుచేసి పంపగా నిధులు మంజూ రైనా పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. అయితే రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో ఈ ఏడాది ఏప్రిల్ 2వ వారంలో కూలిపోయిన పీఏబీఆర్ రెగ్యూలేటర్ స్థానంలో నూతన రెగ్యూలేటర్ నిర్మా ణంతోపాటు శిథిలావస్థలో ఉన్న ఎంపీఆర్ రెగ్యూలేటర్ స్థానంలో నూతన రెగ్యూలేటర్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయి ంచి చెరో రెగ్యూలేటర్‌కు 4 కోట్ల రూపాయల వంతున 8 కోట్ల రూపాయలు మేర నిధులు మంజూరు చేసింది. దీంతో పనులు ప్రారం భంకాగా అకాల వర్షాలు, కాలువలో వరద నీటి కారణంగా పనులు అనుకు న్నంత మేర వేగంగా జరుగడంలేదని తెలుస్తోంది. పీఏబీఆర్ రెగ్యూలేటర్ నిర్మాణ పనులు భూమి చదును దశలోనే ఉండగా ఎంపీఆర్ రెగ్యూలేటర్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కట్టాలు సగం వరకు పూర్తి కావచ్చాయి. కాగా జూలై రెండు లేదా మూడో వారంలో తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీకు నీటి విడుదల జరిగే అవకాశాలు ఉండగా ఆలోపు నిర్మాణాలు పూర్తి, షట్లర్ల బిగింపు సాధ్యమేనా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే అధికారులు ఇప్పుడున్న పాత రె గ్యూలేటర్‌ను ఇప్పటివరకు తొలగించలేదని తెలుస్తోంది. అయితే అధికారులు మాత్రం ఎంపీఆర్ రెగ్యూలేటర్ నిర్మాణాన్ని కాలువకు నీళ్లొచ్చే లోపే పూర్తి చేస్తామని పీఏబీఆర్ నిర్మాణ పనులు మాత్రం కాలువకు నీళ్లొచ్చి ఆగిపోయిన తరువాత ప్రారంభించి 2026లో పూర్తి చేస్తామని చెబుతున్నారు. ఏదిఏమైనా హెచ్‌ఎల్‌సీ కాలువపై పీఏబీఆర్, ఎంపీఆర్ నూతన రెగ్యూలేటర్ల నిర్మాణ పనులు జరుగుతుండటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఏబీఆర్ కాలువ అనేక ప్రాంతాల్లో శిథిలమైందని కాలువకు నీరు వచ్చేలోపు కనీసం మరమ్మతులు పూర్తి చేయాలని లేనిపక్షంలో గండ్లు పడి పంట పొలాలు మునిగిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు అంటున్నారు.



కాలువలో నీరు ముందుకు రాకుండా అడ్డు వేసిన దృశ్యం

# తల్లికి వందనం పథకం అమలుతో సంబరాలు

తాడిపత్రిటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

తల్లికి వందనం పథకం అమలుతో సంబరాలు జరుపుకుంటున్నారని 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం 30వవార్డు భగత్‌సింగ్‌నగర్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కౌన్సిలర్ మల్లికార్జున మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంత మంది పిల్లలు వుంటే అంతమందికి 15 వేల రూపాయలు అందులో స్కూలుకి 2 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో వార్డులోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, జనసేన నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ మల్లికార్జున

# నవీన్‌నాయక్ కుటుంబానికి ఆర్థికసాయం

తనకల్లు, జూన్ 13 ప్రభాతవార్త

మండలంలోని ఏనుగుండు తాండాకు చెందిన కొర్ర వెంకట రమణ కుమారుడు నవీన్‌నాయక్ వారం రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలయ్యాయి. అతనికి ఒక చెయ్యి తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏను గుండుతాండాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కొర్ర భూష ణనా యక్ 10 రూపాయల ఆర్థిక సాయాన్ని నవీన్‌నాయక్ కుటుంబానికి అంద చేశారు. ఈ కార్యక్రమంలో బాగేపల్లి అశోక్, ఈశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

# డ్వామా ఏపీవోలు జాయినింగ్‌కు అడ్డంకులు...!

**మొదటిపేజి తరువాయి....** ఆ ఏపీవోలు జిల్లా కలెక్టర్‌ను నేరుగా కలిసి సమస్యను వివరించారు. ఇందుకుగల కారణాలతో తనకు ఫైల్‌ను పంపించాలని జిల్లా కలెక్టర్ డ్వామా పీడీని ఆదేశించారు. దీంతో పీడీ ఫైల్ తయారు చేసేపనిలో నిమగ్నమైయ్యారు. అంతే కాకుండా ఏపీవో రవి యల్లనూరు మండలానికి బదిలీ అయ్యారు. ఆయన జాయిన్ అయ్యారు. కానీ ఆయన్ను ఉన్నఫలంగా వెనక్కి పంపించారు. అంతే కాకుండా రాయదుర్గం ఏపీవోగా పనిచేస్తున్న ఏ.విశ్వభారతి, కుందుర్పి మండల ఏపీవోగా పనిచేస్తున్న ఓబిరెడ్డి లను ఉన్నఫలంగా ఎనిమిది నెలల క్రితమే పీడీ కార్యాలయానికి పంపించారు. అందులో ఏపీవో ఓబిరెడ్డి ప్రతి నెల డ్యూటీ సర్టిఫికెట్‌ను కుందుర్పి ఎంపీడీవో కార్యాలయానికి పంపిస్తున్నప్పటికీ ఆయనకు గత ఎనిమిది నెలలుగా జీతాలు మంజూరు చేయలేదని తెలిసింది. ఆయా మండలాల్లో రెండు ఏపీవోలు లేకపోవడంతో ఉపాధిహామీ పనుల పర్యవేక్షణ సక్రమంగా జరగడం లేదు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరం కోసం చర్యలు తీసుకోవాలని ఏపీవోలు కోరుతున్నారు.

### జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాము: డ్వామా పీడీ సలీంబాషా

ఆరు మంది ఏపీవోల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాము. ఆ ఆరుగురు ప్రస్తుతం తాత్కాలికంగా పీడీ కార్యాలయంలోనే పనిచేస్తున్నారు. సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నాము. త్వరలోనే అన్ని ఖాళీగా ఉన్న మండలాలకు రెగ్యులర్ ఏపీవోలను నియామించి ఉపాధిహామీ పనులపై పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకుంటాం.

# నూతన వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టిన భారతి

తనకల్లు, జూన్ 13 ప్రభాతవార్త

తనకల్లు మండల నూతన వ్యవసాయాధికారిగా భారతి శుక్రవారం బాధ్య తలు చేపట్టారు. ఆమె నల్లచెరువు నుండి తనకల్లుకు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఏఒగా పనిచేస్తున్న శ్రీహరినాయక్ కదిరికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి భారతి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో వుంటూ తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని ఆమె పేర్కొన్నారు.



ఏఒగా బాధ్యతలు చేపట్టిన భారతి